"మధురమైన పిల్లలూ - మీ సౌభాగ్యాన్ని తయారుచేసుకోవాలంటే ఈశ్వరీయ సేవలో నిమగ్నమవ్వండి, మాతలకు-కన్యలకు తండ్రిపై బలిహారమవ్వాలి అన్న ఉత్సాహము కలగాలి, శివశక్తులు తండ్రి పేరును ప్రఖ్యాతము చేయగలరు"

ప్రశ్న:- కన్యలందరికీ తండ్రి ఏ శుభమైన సలహాను ఇస్తారు?

జవాబు:- ఓ కన్యలూ - మీరు ఇప్పుడు అద్భుతము చేసి చూపించండి. మీరు మమ్మా సమానముగా అవ్వాలి. ఇప్పుడు మీరు లోక-మర్యాదలను వదలండి. నష్టోమోహులుగా అవ్వండి. ఒకవేళ అధర్ కన్యగా అయినట్లయితే మచ్చ పడిపోతుంది. మీరు రంగు-రంగుల మాయ నుండి సురక్షితంగా ఉండాలి. మీరు ఈశ్వరీయ సేవను చేసినట్లయితే వేలాది మంది వచ్చి మీ చరణాలపై పడతారు.

ఓం శాంతి. శివశక్తులైన మీరు ఉత్సాహముతో ఎగురుతూ ఉండేవారు. తండ్రిపై బలిహారమవ్వాలి అన్న ఉత్సాహము కలగాలి. దీనినే ఈశ్వరీయ నషా అని అంటారు. తండ్రి తమ ఎదురుగా ఎవరెవరు కూర్చుని ఉన్నారు అని చూడాల్సి వస్తుంది. వాస్తవానికి క్లాసులో కూర్చునే విధానం ఎలా ఉండాలంటే టీచర్ యొక్క దృష్టి ప్రతి ఒక్కరిపైనా పడాలి. అప్పుడిది సత్సంగము వలె ఉంటుంది. కానీ ఏం చేయాలి, డ్రామాలో ఇలా రచించబడి ఉంది, క్లాసులో నంబరువారుగా కూర్చోబెట్టలేము. పిల్లలు తండ్రి ముఖాన్ని చూడాలి అనే దాహముతో ఉంటారు కదా, అలాగే తండ్రి కూడా దాహముతో ఉంటారు. పిల్లలు లేకపోతే ఇంట్లో అంధకారము ఉన్నట్లుగా భావిస్తారు. పిల్లలైన మీరు ప్రకాశాన్ని తీసుకువచ్చేవారు. మీరు కేవలం భారత్ లోనే కాదు, మొత్తం ప్రపంచమంతటిలోనూ ప్రకాశాన్ని తీసుకువచ్చేవారు.

పాట:- మాతా ఓ మాతా, నీవు అందరి భాగ్యవిధాతవు...

ఓం శాంతి. ఈ పాటలు కూడా మీ శాస్త్రాలే. సర్వ శాస్త్రాలకు శిరోమణి గీత. మహాభారతము, రామాయణము, శివపురాణము, వేదాలు, ఉపనిషత్తులు మొదలైన ఇతర శాస్త్రాలన్నీ దీని నుండే వెలువడ్డాయి. ఇది అద్భుతము కదా. వీరు నాటకాలలోని పాటలను మ్రోగిస్తున్నారు, వీరి వద్ద శాస్త్రాలేమీ లేవు అని మనుష్యులు అంటారు. మనము అంటాము - ఈ పాటల నుండి ఏ అర్థమైతే వెలువడుతుందో, దాని నుండి సర్వ వేద-గ్రంథాలు మొదలైనవాటి సారము వెలువడుతుంది. (పాట మ్రోగింది). ఇది మమ్మా మహిమ. మాతలైతే ఎందరో ఉన్నారు. కానీ ముఖ్యమైనవారు జగదాంబ. ఈ జగదాంబయే స్వర్గ ద్వారాలను తెరుస్తారు. అప్పుడు మొదట ఆమె స్వయం జగత్తుకు యజమానిగా అవుతారు, తప్పకుండా తల్లితోపాటు పిల్లలైన మీరు కూడా ఉన్నారు. నీవే తల్లివి, తండ్రివి... అన్న గాయనము వారిదే. శివబాబానే మాత-పిత అని అంటారు. భారత్ లో జగదాంబ కూడా ఉన్నారు మరియు జగత్పిత కూడా ఉన్నారు. కానీ బ్రహ్మాకు అంతటి పేరు కానీ, మందిరాలు మొదలైనవి కానీ లేవు. కేవలం అజ్మేరులో బ్రహ్మా మందిరము ఎంతో ప్రసిద్ధముగా ఉంది, అక్కడ బ్రాహ్మణులు కూడా ఉంటారు. బ్రాహ్మణులు రెండు రకాలవారు ఉంటారు - సారసిద్ధులు మరియు పుష్కరిణి బ్రాహ్మణులు. పుష్కర్ అనే స్థానములో ఉండేవారిని పుష్కరిణి బ్రాహ్మణులు అని అంటారు. కానీ ఆ బ్రాహ్మణులకు ఈ విషయాలు తెలియవు. వారు - మేము బ్రహ్మా ముఖవంశావళి అని అంటారు. జగదాంబ పేరు అయితే ఎంతో ప్రసిద్ధమైనది. బ్రహ్మా గురించి అంతగా తెలియదు. ఎవరికైనా ధనము బాగా లభిస్తే, అది సాధు-సన్యాసుల కృప అని భావిస్తారు. ఈశ్వరుని కృప అని భావించరు. తండ్రి అంటారు, నేను తప్ప ఇంకెవ్వరూ కృప చూపించలేరు. మనమైతే సన్యాసుల మహిమను కూడా చేస్తాము. ఒకవేళ ఈ సన్యాసులు పవిత్రంగా లేకపోయుంటే భారత్ కాలిపోయి మరణించేది. కానీ సద్గతిదాత అయితే ఒక్క తండ్రే. మనుష్యులు మనుష్యులకు సద్గతిని ఇవ్వలేరు.

బాబా అర్థం చేయించారు, సీతలైన మీరందరూ శోకవాటికలో ఉన్నారు. దుఃఖములో శోకమైతే ఉంటుంది కదా. అనారోగ్యాలు మొదలైనవి ఉన్నప్పుడు దుఃఖము ఉండదా. అనారోగ్యంపాలు అయితే - మళ్ళీ ఎప్పుడు బాగవుతాము అన్న ఆలోచన తప్పకుండా నడుస్తుంది. అంతేకానీ అలా అనారోగ్యంగానే ఉండిపోవాలి అనైతే అనరు కదా. బాగా అయిపోవాలి అని పురుషార్థం చేస్తారు. లేకపోతే మందులు మొదలైనవి ఎందుకు తీసుకుంటారు? ఇప్పుడు తండ్రి అంటారు, నేను పిల్లలైన మిమ్మల్ని ఈ దుఃఖాలు, రోగాలు మొదలైనవాటి నుండి విడిపించి మీకు కానుకను ఇస్తాను. మాయా రావణుడు మీకు దుఃఖాన్ని ఇచ్చాడు. నన్ను సృష్టి రచయిత అని అంటారు. భగవంతుడు దుఃఖాన్ని ఇచ్చేందుకని సృష్టిని రచించారా అని అందరూ అంటారు. స్వర్గంలో ఇలా అంటారా. ఇక్కడ దుఃఖము ఉంది కావున

మనుష్యులు అంటారు - భగవంతునికి ఏమయ్యిందని దుఃఖపు సృష్టిని రచించారు, అతనికి వేరే పనేమీ లేదా? కానీ తండ్రి అంటారు, ఈ సుఖదుఃఖాల, గెలుపు-ఓటముల ఆట తయారుచేయబడి ఉంది. భారత్ లోనే రామ-రావణుల ఆట ఉంది. భారత్ రావణుడితో ఓడిపోయి ఓటమిని పొందింది, మళ్ళీ రావణుడిపై విజయం పొంది రామునికి చెందినది అవుతుంది. రామ అని శివబాబాను అంటారు. అర్థం చేయించేందుకు రామ అన్న పేరును మరియు శివ అన్న పేరును కూడా ఉపయోగించవలసి ఉంటుంది. శివబాబా పిల్లలకు యజమాని లేక నాథుడు. వారు మిమ్మల్ని స్వర్గానికి యజమానులుగా చేస్తారు. తండ్రి వారసత్వము స్వర్గ ప్రాప్తి, ఆ తర్వాత అందులో పదవులు ఉన్నాయి. స్వర్గంలోనైతే దేవతలే ఉంటారు. అచ్ఛా, స్వర్గాన్ని తయారుచేసేవారి మహిమను వినండి.

(పాట) భారత్ యొక్క సౌభాగ్యవిధాత ఈ జగదాంబయే. ఆమె గురించి ఎవరికీ తెలియదు. అంబాజీ మందిరానికి ఎందరో మనుష్యులు వెళ్తూ ఉంటారు. ఈ బాబా కూడా ఎన్నో సార్లు వెళ్ళారు. బబుర్ నాథ్ మందిరానికి, లక్ష్మీ-నారాయణుల మందిరానికి అనేక సార్లు వెళ్ళి ఉంటారు. కానీ ఏమీ తెలిసేది కాదు. ఎంత అవివేకులుగా ఉండేవారు. ఇప్పుడు నేను ఇతడిని ఎంత వివేకవంతునిగా తయారుచేసాను. భారత్ యొక్క సౌభాగ్యవిధాత - అనే ఈ జగదాంబ యొక్క టైటిల్ ఎంత పెద్దది. ఇప్పుడు మీరు అంబాజీ మందిరానికి వెళ్ళి సేవ చేయాలి. జగదాంబ యొక్క 84 జన్మల కథను తెలియజేయాలి. ఆ మాటకొస్తే మందిరాలైతే ఎన్నో ఉన్నాయి. మమ్మా యొక్క ఈ చిత్రాన్ని అయితే వారు ఒప్పుకోరు. అచ్ఛా, ఆ అంబ యొక్క విగ్రహము గురించే అర్థం చేయించండి, దానితోపాటు ఈ పాటను కూడా తీసుకువెళ్ళండి. ఈ పాటయే మీ సత్యమైన గీత. సేవ అయితే ఎంతో ఉంది కదా. కానీ సేవ చేసే పిల్లలలో కూడా సత్యత కావాలి. మీరు ఈ పాటను జగదాంబ మందిరంలోకి తీసుకువెళ్ళి అర్థం చేయించండి. జగదాంబ కూడా కన్యయే, బ్రాహ్మణియే. జగదాంబకు ఇన్ని భుజాలను ఎందుకు చూపించారు? ఎందుకంటే ఆమెకు సహాయకులైన పిల్లలు ఎంతోమంది ఉన్నారు. శక్తి సైన్యము ఉంది కదా. అందుకే చిత్రాలలో అనేక భుజాలను చూపించారు. శరీరాన్ని ఎలా చూపిస్తూ ఉంటారు. భుజాల గుర్తును చూపించడము సహజముగా ఉంటుంది, అది శోభిస్తుంది. అన్ని కాళ్ళను కూడా చూపిస్తే ఆ రూపము ఎలా ఉంటుందో ఏమో. బ్రహ్మకు కూడా భుజాలను చూపిస్తారు. మీరంతా వారి పిల్లలు కానీ ఇన్ని భుజాలనైతే చూపించలేరు. కావున కన్యలు, మాతలు అయిన మీరు సేవలో నిమగ్నమైపోవాలి. మీరు మీ సౌభాగ్యాన్ని తయారుచేసుకోండి. అంబ మందిరానికి వెళ్ళి మీరు ఈ పాటపై మహిమ చేసినట్లయితే ఎంతో మంది వచ్చేస్తారు. మీరు ఎంత పేరును తీసుకొస్తారంటే పాత బ్రహ్మకుమారీలు కూడా అంతటి పేరును తీసుకురారు. ఈ చిన్న-చిన్న కన్యలు అద్భుతము చేయగలరు. బాబా కేవలం ఒక్కరికే కాదు, కన్యలందరికీ చెప్తున్నారు. వేలాదిమంది వచ్చి మీ చరణాలపై పడతారు. మీ చరణాలపై ఎంతమందైతే పడతారో, అంతమంది వారి చరణాలపై పడరు. ఇందులో లోక-మర్యాదలను వదిలేయాలి. పూర్తిగా నష్టోమోహులుగా అవ్వాలి. నేనైతే నిశ్చితార్థం చేసుకునేదే లేదు, మేము పవిత్రంగా ఉంటూ భారత్ ను స్వర్గంగా తయారుచేసే సేవను చేస్తాము అని అంటారు. అదర్ కుమారీకి ఎంతైనా మచ్చ పడిపోతుంది. కుమారి నిశ్చితార్థం చేసుకోగానే మచ్చ పడడం ప్రారంభమవుతుంది. రంగు-రంగుల మాయ అంటుకుంటుంది. ఈ జన్మలో మనుష్యులు ఎలా ఉన్నవారు ఎలా అవ్వగలుగుతారు. మమ్మా కూడా ఈ జన్మలోనే ఇలా అయ్యారు కదా. వాళ్ళకు అల్పకాలికంగా పదవి లభిస్తుంది. మమ్మాకు 21 జన్మలకు లభిస్తుంది. మీరు కూడా నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతున్నారు. సంపూర్ణంగా పాసైపోతే దైవీ జన్మ లభిస్తుంది. వారిది అల్పకాలిక సుఖము, అందులోనూ ఎంతటి చింత ఉంటుంది. మనము గుప్తముగా ఉన్నాము. మనము బాహ్యంగా ఏ విధమైన షో చేయకూడదు. వారు షో చేస్తారు. ఈ రాజ్యం ఎండమావుల వంటిది. అంధుని సంతానము అంధులు అని ద్రౌపది అన్నట్లుగా శాస్త్రాలలో కూడా ఉంది. ఇప్పుడు దేనినైతే రాజ్యముగా భావిస్తున్నారో, అది ఇక అంతమైపోనున్నది. రక్తపు నదులు ప్రవహించనున్నాయి. పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు ప్రతి ఇంట్లో ఎంతగా కొట్లాటలు జరిగాయి. ఇప్పుడైతే నడుస్తూ-తిరుగుతూ దారిలో కొట్లాట జరుగుతుంది. ఎంత రక్తము ప్రవహిస్తూ ఉంటుంది, దీనిని స్వర్గము అని అంటారా? ఇది కొత్త ఢిల్లీ, కొత్త భారతదేశమా? కొత్త భారత్ పరిస్తాన్ గా ఉండేది. ఇప్పుడైతే వికారాలు ప్రవేశించి ఉన్నాయి, ఇవి పెద్ద శత్రువులు. రామ-రావణుల జన్మను భారత్ లోనే చూపిస్తారు. శివ జయంతిని విదేశాలలో జరుపుకోరు, ఇక్కడే జరుపుకుంటారు. రావణుడు ఎప్పుడు వస్తాడో మీకు తెలుసా? ఎప్పుడైతే పగలు పూర్తి అయి రాత్రి వస్తుందో, అప్పుడు రావణుడు వస్తాడు. దానినే వామ మార్గము అని అంటారు. వామ మార్గములోకి వెళ్ళడంతో దేవతల పరిస్థితి ఎలా అయిపోతుంది అనేది కూడా చూపిస్తారు.

పిల్లలు సేవ చేయాలి. ఎవరైతే స్వయం జాగృతులుగా ఉంటారో, వారే జాగృతులుగా చేయగలరు. బాబా అయితే శుభచింతకులు. వీరికి ఎక్కడా మాయ దెబ్బ తగలకూడదు అని అంటారు. రోగగ్రస్థులుగా అయితే సేవ చేయలేరు.

జగదాంబకే జ్ఞాన కలశం లభిస్తుంది, లక్ష్మికి కాదు. లక్ష్మికి ధనాన్ని ఇచ్చారు, తద్వారా దానము చేయగలుగుతారు. కానీ అక్కడైతే దానము మొదలైనవి ఉండవు. దానమనేది ఎల్లప్పుడూ పేదలకే ఇవ్వడం జరుగుతుంది. కావున కన్యలు ఈ విధంగా మందిరాలలోకి వెళ్ళి సేవ చేసినట్లయితే ఎంతోమంది వస్తారు, అభినందిస్తారు, చరణాలపై పడతారు. మాతలపై కూడా గౌరవం ఉంది. మాతలు విన్నట్లయితే ప్రసన్నులవుతారు. పురుషులకైతే తమ నషా ఉంటుంది కదా.

బాబా అర్థం చేయించారు - ఈ సాకారుడు బాహర్యామి. ఇతని లోపల ఉండే నాథుడు నాథులకే నాథుడు. కృష్ణుడిని లార్డ్ కృష్ణ అని అంటారు. మనమంటాము - శ్రీకృష్ణునికి కూడా లార్డ్ ఆఫ్ లార్డ్ ఆ పరమాత్మ. వారికి ఈ ఇల్లు ఇవ్వడం జరిగింది. కావున ఇతను యజమాని కూడా, యజమానురాలు కూడా, రెండూ అవుతారు. ఇతను పురుషుడు కూడా, స్త్రీ కూడా. ఇది అద్భుతము కదా.

భోగ్ పెట్టడం జరుగుతుంది. అచ్ఛా, బాబాకు అందరి ప్రియస్మృతులను తెలపండి. ఆ పెద్ద గురువుకు సంతోషంగా నమస్కారాలు పంపిస్తాము, ఇది ఒక ఆచారము. ఏ విధంగా ప్రారంభములో సాక్షాత్కారాలు జరిగేవో, అలా అంతిమములో కూడా బాబా చాలా ఆహ్లాదపరుస్తారు. ఆబూకు చాలామంది పిల్లలు వస్తారు, ఎవరైతే ఉంటారో వారు చూస్తారు. అచ్ఛా.

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

రాత్రి క్లాస్**: 08-04-68**

ఈ ఈశ్వరీయ మిషన్ కొనసాగుతోంది. ఎవరైతే మన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారు ఉంటారో వారే వస్తారు. ఏ విధంగా క్రిస్టియన్లుగా తయారుచేయడం వారి ధ్యేయము. ఎవరైతే క్రిస్టియన్లుగా అవుతారో, వారికి క్రిస్టియన్ వంశములో సుఖము లభిస్తుంది, మంచి జీతము లభిస్తుంది, అందుకే ఎంతోమంది క్రిస్టియన్లుగా అయ్యారు. భారతవాసులు అంతటి జీతము మొదలైనవి ఇవ్వలేరు. ఇక్కడ లంచగొండితనము ఎంతో ఉంది, మధ్యలో లంచము తీసుకోకపోతే ఉద్యోగం నుండే తీసేస్తారు. మరి అటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలి అని పిల్లలు తండ్రిని అడుగుతారు. వారు అంటారు, యుక్తిగా పని చేయండి, ఆ తర్వాత శుభకార్యంలో దానిని వినియోగించండి.

మీరు వచ్చి పతితులైన మమ్మల్ని పావనులుగా తయారుచేయండి, విముక్తులుగా చేయండి, ఇంటికి తీసుకువెళ్ళండి అని ఇక్కడ అందరూ తండ్రిని పిలుస్తారు. తండ్రి తప్పకుండా ఇంటికి తీసుకువెళ్తారు కదా. ఇంటికి వెళ్ళేందుకే ఇంతటి భక్తి మొదలైనవి చేస్తారు. కానీ ఎప్పుడైతే తండ్రి వస్తారో, అప్పుడే తీసుకువెళ్తారు కదా. భగవంతుడు ఒక్కరే. భగవంతుడు అందరిలోకి వచ్చి మాట్లాడుతారని కాదు. వారు రావడమనేది సంగమములోనే జరుగుతుంది. ఇప్పుడు మీరు ఇటువంటి విషయాలను నమ్మరు. ఇంతకుముందు నమ్మేవారు. ఇప్పుడు మీరు భక్తి చేయరు. మీరంటారు - మేము ఇంతకుముందు పూజ చేసేవారము, ఇప్పుడు తండ్రి మమ్మల్ని పూజ్య దేవతలుగా తయారుచేయడానికి వచ్చారు. మీరు సిక్కులకు కూడా అర్థం చేయించండి. మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయడానికి భగవంతునికి ఎంతో సమయం పట్టదు అన్న గాయనం ఉంది కదా. దేవతలకు మహిమ ఉంది కదా. దేవతలు సత్యయుగంలోనే ఉంటారు. ఇప్పుడు ఇది కలియుగము. తండ్రి కూడా సంగమయుగములో పురుషోత్తములుగా అయ్యే శిక్షణను ఇస్తారు. దేవతలు అందరికన్నా ఉత్తములు, అందుకే అంతగా పూజిస్తారు. ఎవరినైతే పూజిస్తారో వారు తప్పకుండా ఎప్పుడో ఒకప్పుడు ఉండేవారు, ఇప్పుడు లేరు. ఈ రాజధాని గతించిపోయింది అని భావిస్తారు. ఇప్పుడు మీరు గుప్తంగా ఉన్నారు. మనం విశ్వాధిపతులుగా అవ్వనున్నామని ఎవరికైనా తెలుసా. మనం చదువుకుని ఈ విధంగా అవుతామని మీకు తెలుసు. కావున చదువుపై పూర్తి అటెన్షన్ ఉంచాలి. తండ్రిని ఎంతో ప్రేమగా స్మృతి చేయాలి. బాబా మనల్ని విశ్వాధిపతులుగా తయారుచేస్తున్నారు కావున మనం ఎందుకు స్మృతి చేయకూడదు. అంతేకాక దైవీ గుణాలు కూడా కావాలి.

అచ్ఛా, ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి మరియు దాదా యొక్క ప్రియస్మృతులు, గుడ్ నైట్ మరియు నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ ప్రపంచములో మీ బాహ్య షోను చేయకూడదు. సంపూర్ణముగా పాసయ్యేందుకు గుప్త పురుషార్థము చేస్తూ ఉండాలి.

2. ఈ రంగు-రంగుల ప్రపంచములో చిక్కుకోకూడదు. నష్టోమోహులుగా అయి తండ్రి పేరును ప్రఖ్యాతము చేసే సేవను చేయాలి. అందరి సౌభాగ్యాన్ని మేల్కొల్పాలి.

వరదానము:- హృదయాభిరాముడైన తండ్రి స్మృతి ద్వారా మూడు కాలాలను మంచిగా చేసుకునే ఇచ్ఛా ముక్త భవ

ఏ పిల్లల హృదయములోనైతే ఒక్క హృదయాభిరాముడైన తండ్రి స్మృతి ఉంటుందో, వారు సదా వాహ్-వాహ్ అనే పాటను పాడుతూ ఉంటారు. వారి మనస్సు నుండి స్వప్నములో కూడా 'అయ్యో' అన్న పదము వెలువడదు ఎందుకంటే ఏదైతే జరిగిందో అది కూడా వాహ్, ఏదైతే జరుగుతూ ఉందో అది కూడా వాహ్ మరియు ఏదైతే జరగనున్నదో అది కూడా వాహ్. మూడు కాలాలు వాహ్-వాహ్ అయినవి అనగా అత్యంత మంచివి. ఎక్కడైతే అంతా మంచిగా ఉంటుందో, అక్కడ ఎటువంటి ఇచ్ఛా (కోరిక) ఉత్పన్నమవ్వలేదు ఎందుకంటే ఎప్పుడైతే అన్ని ప్రాప్తులూ ఉంటాయో, అప్పుడే అంతా మంచిగా ఉంది అని అంటారు. ప్రాప్తి సంపన్నులుగా అవ్వడమే ఇచ్ఛా ముక్తులుగా అవ్వడము.

స్లోగన్:- సంస్కారాలను ఎంత శీతలముగా చేసుకోండంటే, ఇక ఆవేశము లేక అధికార దర్పము యొక్క సంస్కారాలు అసలు ఇమర్జ్ అవ్వకూడదు.